# గొప్ప బలిష్ఠుడైన జయశాలి

మీకు శుభోదయము. మీలో ప్రతి ఒక్కరికి చాలా “సంతోషకరమైన ఈస్టర్!” ప్రభువు యొక్క పునరుత్థానమును సంస్మరణ చేసుకొంటూ, ఆయనను కొనియాడే అతిగొప్ప దినములలో, ఇది ఒక దినము. ఇది ప్రపంచ చరిత్రలోనే అత్యంత గొప్ప దినములలో ఒకటైయున్నది. ఇది పునరుత్థానమైయున్నది. ఈ గొప్ప దినమును బట్టి, ఈ ఉదయమున ఇక్కడ ఉండుట, మనకు ఎంతో సంతోషముగా యున్నది. సూర్యుడు ఉదయించుటను చూచుట, మరియు పుష్పములు భూమిలో నుండి పైకివచ్చుట, సమస్తమూ ఈస్టర్‌ను గూర్చి మాట్లాడుచున్నది.

ఇప్పుడు, ఒక్క నిముషము మన తలలను వంచుదాము.

2 తండ్రివైన దేవా, నీ సన్నిధిలోనికి మేము వచ్చాము. ఈ ఉదయమున, నీవు కొంచెము అధికమైన దీవెనను పరలోకము నుండి మాకు ఇవ్వాలని, ఎదురుచూస్తున్నాము, మా సొంత ఆత్మలలో ఈస్టర్ యొక్క ఒక చిన్న స్పర్శ; మేము ఈ స్థలమును విడిచిపెట్టినపుడు, ఎమ్మాయి నుండి వచ్చినవారు, చెప్పినట్లుగా మేమును చెప్పుదుముగాక, “ఆయన సన్నిధిని బట్టి, మన హృదయములు మనలో మండలేదా?” ఏలయనగా, ఆయన నామములో, ఆయన మహిమ కొరకు, మేము అడుగుచున్నాము. ఆమేన్.

3 చివరి పుస్తకములో, పరిశుద్ధ మత్తయి సువార్త 28వ అధ్యాయము, 7వ వచనము, ఈ సేవలో మనము ముందుకు వెళ్ళుచుండగా, నేను ఒక అంశము కొరకు చదువగోరుదును.

> *త్వరగా వెళ్లి, ఆయన మృతులలో నుండి లేచియున్నాడని ఆయన శిష్యులకు తెలియజేయుడి; ఇదిగో ఆయన గలిలయలోనికి మీకు ముందుగా వెళ్ళుచున్నాడు; అక్కడ మీరు ఆయనను చూతురు: ఇదిగో మీతో చెప్పితిననెను.*

4 ఈ భూమి మీద యున్న ప్రజలకు మరియు మనిషికి ఎన్నో గొప్ప అధికార నియామకములు ఇయ్యబడియున్నవి. కాని దీని అంత గొప్ప అధికార నియామకము అక్కడలేదు, అదే, “ఆయన మృతులలో నుండి లేచియున్నాడని ఆయన శిష్యులకు తెలియజేయుడి.” ఇది ఒక గొప్ప అధికార నియామకమైయున్నది. ఇది ఇవ్వబడే ఒకే మార్గము, మొదట, అక్కడ ఒక గొప్ప విజయమున్నది.

5 మన దినములలో, గతించిన దినములలో, మరియు ఈ గొప్ప ప్రపంచ చరిత్రలో, విశాలమైన యుద్ధ పొలములలో మనుషులున్నారు; అక్కడ అనేకమంది జయశాలురు ఉన్నారు, ఎన్నో గొప్ప కార్యములు మానవాళి కొరకు జరిగించబడియున్నవి.

6 ఉదాహరణకు, ఈ ఉదయమున నేను వస్తూ, పెందలకడ లేచి ఆలోచిస్తున్నాను, మరియు ఎక్కువ చదువుటకు నాకు సమయము లేదు.

కారణము, గతరాత్రి, ఏ భాగమో నాకు తెలియదు, మరియు ఈరోజు ఏమిటో, అది పరిచర్యలలో, సంఘకాపరికి మరియు నా మధ్య యున్నది. కాని నేను దారి గుండా వస్తూ, నేను ఎరిగిన, ఈ శ్రేష్ఠమైన దినమును గూర్చి, ఒక వర్తమానమును ప్రజలకు ఇవ్వాలని, నేను తలంచియున్నాను. నేను దీనిని గూర్చి ఆలోచించాను, "వెళ్ళి ఆయన శిష్యులతో చెప్పండి." ఇప్పుడు, ఆయన శిష్యులు అనగా, ఆయనను "వెంబడించువారు." ఒక శిష్యుడు అనగా "ఒక వెంబడించువాడు." అప్పుడు నేను ఈ అంశమును గూర్చి ఆలోచించాను, గొప్ప *బలిష్ఠుడైన జయశాలి.*

7 మానవ జీవితమును మరింత మెరుగు చేయుటకు, వారు ఎలాటి గొప్ప కార్యములు చేసియున్నారో, ఈ ప్రపంచములో ఎంతమంది జయశాలురను కలిగియున్నామో, వారిని గూర్చి ఆలోచించుచున్నాను. ఆ వెనుక అతని దినమున యున్న, గొప్ప నెపోలియన్ గూర్చి నేను తలంచుచుంటిని, ఎలాగు అతడు ఒక ఫ్రెంచివాడు కచ్చితముగా కాదు, కాని అతడు తన మనస్సులో ఒకదానిని కలిగియుండెను. మొదట, అతడు ఫ్రాన్స్ ను హేయముగా ఎంచాడు, అతడు వారిని ప్రేమించలేదు. అతడు ద్వీపముల నుండి వచ్చాడు. కాని అతని హృదయములో ఒక ఆలోచన యున్నది, అదేమనగా, ఒక దినమున అతడు జయిస్తాడు. అతడు వీటిని మనస్సులో కలిగియున్న కారణమేమనగా, అతడు దానిపై ముందుకు పనిచేయుటకు ఒకదానిని కలిగియుండవలసి యుండెను.

8 ప్రతి మనిషికి, నీవు ఒక పని చేయుటకు ముందు, నీవు ఒక ఉద్దేశ్యమును కలిగియుండవలసియున్నది, ఒక ప్రత్యామ్నాయము, ఏదో ఒకదాని మీద నీవు పనిచేయుట, ఒక ఉద్దేశ్యము కొరకు, ఒక దాని ద్వారా పనిచేయుట.

9 మనమందరము ఎరిగియున్నట్లుగా, హిట్లర్ యొక్క చరిత్రను తీసుకొందాము---లేక, హిట్లర్ కాదు, కాని నెపోలియన్, అదేమనగా అతడు చంద్రుడి ద్వారా, నక్షత్రములు మారుట ద్వారా ప్రయాణము చేసేవాడు. అతడు ఎదురుచూస్తూ, ఆ మార్గములో పనిచేశాడు; కారణమేమనగా అతడు ఒకసారి ఆలాగున చేసినపుడు, అతడు ఒక విజయము పొందాడు. మరియు అతడు ఫ్రాన్స్ లోనికి వచ్చి, అతడు ఒక గొప్ప యుద్ధవీరుడయ్యాడు. అతనితో సమ్మతించనందువల్ల, అతడు అనేకమంది మనుషులను చంపాడు. అతనికి వ్యతిరేకముగాయున్న దేనినైనా, అతని మొత్తము దేశమును శుభ్రము చేశాడు. అతడు దానిని సంపూర్ణముగా తుడిచివేశాడు, అతడు ఆ మార్గములో దానిని కలిగియుండవలసియుండెను. అతడు ఆ మార్గములో దానిని కలిగియుండకపోతే, అక్కడ ఏదో ఎల్లవేళలా అతనికి వ్యతిరేకముగా యుంటుంది, మరియు అతడు కలిగియున్న గొప్ప ప్రణాళికను, అతడు మనసులో కలిగియుండెను. ఆలాగు కానియెడల, అతని సొంత జీవితము గసిక (మరణ పాశము) నొద్ద యుంటుంది. కాబట్టి అతని పూర్తి రాజ్యము, ఉండవలసినంత పరిపూర్ణముగా అతడు ఎంత పరిపూర్ణముగా పొందగలడో, అంత పరిపూర్ణముగా దానిని పొందాలి.

10 నేను ఆలోచించుచున్న ఈ గొప్ప జయశాలిని గూర్చి, ఇప్పుడు దీనిలో మీరు నన్ను వెంబడించుచున్నారు. అతని రాజ్యములో యున్న సమస్తమూ అతని కొరకై తప్పక యుండాలి. అది తప్పక హృదయము, ఆత్మ, శరీరము అతని కొరకు యైయుండాలి. అక్కడ ఏదియు అతనికి వ్యతిరేకముగా యుండరాదు. అతనికి

వ్యతిరేకముగా యున్న దేనినైనా, అతడు రద్దు చేస్తాడు. సమస్తము పరిపూర్ణముగా అతని కొరకే యుండాలి. మరియు అప్పుడు...

11 నెపోలియన్, అతడు ఆయుధములను, ఫిరంగులను, తుపాకులను, ఖడ్గములను, తుపాకులతో హతమార్చే వారిని తీసుకొన్నాడు. ప్రపంచమును జయించాలనే, ఈ ఒక్క తలంపుతో అతడు ముందుకుసాగాడు. అతడు ముప్పయి మూడవ ఏట, దానిని ఆచరణాత్మకముగా చేశాడు. అతడు ఒక యౌవ్వనస్థునిగా యున్నప్పుడు, అతడు మద్యపానమును నిషేదించాడు. మరియు అతని గొప్ప పేరు ప్రఖ్యాతలు, అతనిని ఎంతో స్వీయశైలి గలవానిగా చేసినవి; అది అతని నరముల మీద పడింది, చివరకు ముప్పయి మూడవ యేట, అతడు ఒక త్రాగుబోతుగా చనిపోయాడు. అతని ఖ్యాతితో, అతడు నిలబడలేకపోయాడు. నేను ఒక మనిషిని గూర్చి ఆలోచించినపుడు, అతడు ముప్పయి మూడవ యేట, ప్రపంచమును జయించి, ఒక త్రాగుబోతుగా చనిపోయాడు, అతని పేరు ప్రఖ్యాతలను బట్టి, అతడు ఏ సిద్ధాంతము కొరకు పోరాడుచున్నాడో దానినే పోగొట్టుకొన్నాడు. అతడు ఒక రకమైన మాదిరి, లేక, ఒక మాదిరి లేక మాదిరి కాదు, కాని అతడు ఒక దయ్యము యొక్క సాధనమైయున్నాడని, నేనంటాను. ప్రపంచమును ఓడించుటకు ప్రయత్నించి, ముప్పయి మూడవ యేట, అతడు ఓడిపోయాడు.

12 కానీ, ఓ, నేను మాట్లాడుచున్న ఈ గొప్ప, బలిష్ఠుడైన జయశాలి, ముప్పయి మూడవ యేట, భూమి మీద యున్న సమస్తమును, పాతాళమును జయించాడు. ముప్పయి మూడవ యేట, ఆయన ఒక గొప్ప బలిష్ఠుడైన జయశాలి!

13 యుద్ధ పొలములలో పోరాడియున్న గొప్ప యుద్ధములను గూర్చి నేను ఆలోచిస్తున్నాను. నెపోలియన్‌తో మనము ముగిస్తామని, నాకు తెలుసు, అదేమనగా అతడు వాటర్‌లూ నొద్ద అతని అంతమునకు వచ్చాడు. ఆ రథముల యొక్క శిథిలముల నుండి, తయారు చేయబడిన అనుకరణలను, రౌతులను, మనుషులను ఎలా యుద్ధ భూమిలో యుంచియున్నారో, ఈ మధ్యనే వాటిని చూసే ఆధిక్యత నాకు కలిగింది. ఆ రథములు గుట్టగా వేయబడియున్నవి, చక్రములు విరిగిపోయి, తిన్నగా ఆ మైదానములలో ఈ గొప్ప ప్రదర్శన తయారుచేయబడినది.

14 ఎంత విరుద్ధముగా యున్నది: ఆ మనిషిని ముప్పయి మూడవ యేట గమనిస్తే, అతని గొప్ప యుద్ధము మరియు జయము, అతని జ్ఞాపక చిహ్నాము నొద్ద యుంచబడినది, ఎంత అపకీర్తిగా యున్నది; తరువాత యెరూషలేమునకు వెళ్ళి, గొప్ప బలిష్ఠుడైన జయశాలి యొక్క జ్ఞాపక చిహ్నామైన, ఒక ఖాళీ సమాధివైపు చూచుట.

15 ఎలాగైనా మరొకటి, అక్కడ జయించుటలో మరొకటి యున్నది. మనము దేనిని గూర్చియైనా పోరాడుతున్నట్లైతే, ఒక వ్యాధి మన శరీరములో యున్నట్లైతే, మరియు జీవ మరణముల మధ్య మనము పోరాడుచున్నట్లైతే, అది జయించబడుటను చూసినపుడు, అది ఎలాటి ఒక విజయము. మనము ఒక పెద్ద దుర అలవాటుపై పోరాడుచున్నప్పుడు, లేక ఏదో మనలను చిక్కులలో పెట్టుచున్న గొప్పది, మనము చివరిగా దానిని జయించినపుడు, గొప్ప జెండాలు

ఊపబడతాయి; మన లోపల అది ఎలాటి భావమును కలిగిస్తుంది, ఏలయనగా మనము అప్పుడు ఒక జయశాలిగా యుండగలము.

16 ఇప్పుడు నేను చివర యుద్ధమును గూర్చి ఆలోచిస్తున్నాను, ఎలా హిట్లర్ వార్సాను తీసుకొన్నాడో. మరియు అది అతి గొప్ప విజయములలో ఒకటైయున్నది అని జర్మనీ వారు తలంచియున్నారు, కారణమేమనగా, వారి గొప్ప ప్రధాన సైన్యాధిపతియైన అడాల్ఫ్ హిట్లర్, ఒకేసారి వార్సాలో సమస్తమును ముంచివేసి, వంతెనలను బ్రద్దలు కొట్టాడు, గొప్ప వంతెనలు పడిపోయినవి. వంతెనలు కూలిపోయినవని, వార్తా పత్రికలు పెద్ద చిత్రములతో, వాటిని ప్రచురించినవి. జర్మనీ వారు వీధుల గుండా కదం తొక్కారు, వారు మేళములు వాయించుకొంటూ, ఈలలు వేయుచున్నారు, మరియు అతడు మొదటి జయమును పొందినప్పుడు, వేల విమానములు అతని మీదుగా దాటినవి. గొప్ప అలెగ్జాండర్ వలె, లేక ఒక నెపోలియన్ వలె, ప్రపంచమును జయించువారుగా, బయట ఉంచబడ్డారు, కాని వారు ఎక్కడ ముగించబడ్డారు? అవమానములోనే. వారు, నిశ్చయముగా.

17 వాళ్ళు ఆ గొప్ప బర్మా నిర్మించినపుడు నాకు గుర్తున్నది. వారు తప్పక---ఆ కొండ మీదుగా దాటినట్లైతే. ఆ కుర్రవాళ్ళలో కొందరు, ఈ ఉదయమున ఈ గొప్ప దారిని దాటినవారు, ఇక్కడ ఈ ఉదయమున కొందరు కూర్చొండియుండవచ్చు. అది ఎలాటి పనియైయున్నది! వారు ఒక నిజమైన పనిని చేసినపుడు, అది ఎంత నిజమైన పనిని తీసుకొని యుంటుందో! ఆ బర్మా దారిని నిర్మించుటకు, ఎంత డబ్బు దానికి ఖర్చుయై యుంటుందో, కోట్ల రూపాయలు! ఆ పని చేయుటకు, ఆ కుర్రవాళ్ళు వారి ప్రాణములను పోగొట్టుకొన్నారు! కాని చివరగా, కొద్ది కాలమునకు, ఆ చివరి మైలు దారి ముగించబడినపుడు, ఎలా ప్రజల నుండి జయధ్వనులు పైకి వెళ్ళియున్నవో! ఆ కొండలను దాటుటకు, విజయమును పొందుటకు, వారు పర్వతములను దానితో దాటగలిగారు.

18 మరొక దారిని గూర్చి నేను ఆలోచన చేస్తున్నాను, అదే, ఒక దినమున మన ధన్యుడైన ప్రభువు యొక్క జీవితమును తీసుకొన్నది. అది భూమి మీద కేవలము ఒక దారి మాత్రమే కాదు, కాని అది ఒక రాజ మార్గము. “పరిశుద్ధ రాజమార్గము,” అని పిలువబడింది, అది అపవిత్రులు పోకూడని మార్గము, కాని కేవలము ముద్ర వేయబడినవారే. ఆయన ఏ ప్రక్కన యున్నాడో ఆ ప్రక్కన యున్నవారు మాత్రమే ఈ రాజ మార్గముగుండా వెళతారు.

19 గొప్ప విజయములు గెలవబడినవి. మనలో అనేకమందికి మొదటి ప్రపంచ యుద్ధము గుర్తుంటుంది. నేను ఒక చిన్న బాలుడుగా యున్నప్పుడు నాకు గుర్తున్నది, ఈలలు ఊదుటను నేను వినగలను; మరియు పొలములోని వ్యవసాయదారులు సహితము, వారి యొక్క గుర్రములను ఆపి, టోపీలను ఆడించారు. వారు కేకలు వేశారు. వారు బిగ్గరగా అరిచారు. ఏమి సంభవించియున్నది? యుద్ధము సమాప్తమైనది. విజయము గెలవబడింది. మనము పోరాడుచున్న ఈ గొప్ప ఆర్థిక వ్యవస్థ, చివరగా మనము జయమును పొందాము.

20 ఈ చివరి ప్రపంచ యుద్ధమును గూర్చి నేను ఆలోచిస్తున్నాను. సరిగ్గా ఆ వీధి అవతల నేను జీవించేవాడను. ఈలలు ఊదుట ప్రారంభమైనపుడు, ప్రజలు వారి

ముంగిళ్ళలోనికి పరుగెత్తారు; స్త్రీలు, వారి మీద యున్న చేతి రుమాళ్ళను తీసి, గాలిలో ఊపుచున్నారు. చెట్ల గుండా తుపాకీ గుళ్ళు దూసుకొని వెళ్ళినవి. ఈలలు ఊదబడినవి. కార్లు వీధుల గుండా పరుగెత్తినవి. ప్రజలు వారి మోకాళ్ళపై పడి, చేతులను పైకెత్తియున్నారు. వారు కేకలు వేశారు. వారు అరిచారు. ఎందుకు? కారణము యుద్ధము సమాప్తమైనది. ధన్యులైన, ప్రియమైన పిల్లలు, సముద్రములు ఆవలి నుండి, తిరిగి ప్రయాణమై వారి యొద్దకు వస్తారు. ఎలాటి విజయము! ఎలాటి సమయము, మరియు ఏ గుండెకైనా ఎలాటి పులకింత! ఎలాటి సునాదము! ఆరాత్రి, అందరు ఎలాటి నవ్వును కలిగియున్నారనగా, నీవు భోజన శాలలోనికి నడిచివెళ్ళి, భుజించి, డబ్బు చెల్లించకుండా, బయటకు నడిచివచ్చావు, అది సరిగానే యున్నది. వేరొకని కారును నీవు ఉపయోగించుకోవచ్చు, అది సరిగానే ఉన్నది. నీకు ఏది కావాలని అడిగియున్నావో, బహుశా, నీవు దానిని పొందియున్నావు. కారణము ఎందుకు? విజయము గెలవబడింది. పిల్లలు తిరిగి ఇంటికి వస్తున్నారు. అంతా సమాప్తమైనది.

21 నా సోదరుడా, నేను ఆలోచన చేస్తున్నాను, విచారమేమనగా ఆ రకమైన భావనలు ఎక్కువ కాలము నిలబడవు. కానీ, క్రైస్తవునికి, ఈ ఉదయమున, విజయము గెలవబడియున్నది. సంతోషపు గంటలు మ్రోగుచున్నవి. దేవునికి మరియు మానవునికి మధ్య యుద్ధము సమాప్తమైనది. విజయము గెలవబడియున్నది.

22 ఏ విజయమైనా గెలుచుటకు ముందు, అక్కడ తప్పక గొప్ప వెల చెల్లించబడాలి. ఓ, ఎలాటి వెలలు! కొన్నిసార్లు అవి చాలా లోతుగా ఉంటాయి, అవి గొప్ప గాయములు చేసి, చీల్చివేస్తాయి. కాని, మనము పర్వతమును కలిగియుండుటకు ముందు, మనము లోయను కలిగియుండాలి. సూర్యుని ప్రకాశమును కలిగియుండుటకు ముందు, మనము తప్పక వర్షమును పొందాలి. మనము వెలుగును పొందుటకు ముందు, మనము తప్పక రాత్రిని పొందాలి. నీవు సరియైన దానిని కలిగియుండుటకు ముందు, వారు తప్పును కలిగియుండవలసియున్నది, లేనిచో తప్పు అనగా ఏమిటో వాళ్ళు ఎన్నడూ ఎరుగలేరు.

23 ఎన్నడైనా గెలిచిన అతి గొప్ప యుద్ధమును జయించుటకు గాను, ఎన్నో సంవత్సరముల క్రితము, ఒకరు మహిమ నుండి బయటకు అడుగు వేశారు. ఆయన తన్నుతాను ఒక దూత రూపమును తీసుకొనలేదు. ఏదో ఒక గొప్ప వ్యక్తిగా ఆయన రాలేదు. కాని ఒక యుద్ధమును గెలుచుటకు, తుపాకి గుళ్ళు, ఆ బాంబులు, భుజాన వేసుకొనే తుపాకులు అవసరము లేదని, ఆయన రుజువు చేయుచుండెను. ఒక చిన్న బాలుడుగా, దీనత్వములో ఆయన తన్నుతాను ధరించుకొని, ఒక పశువుల తొట్టెలో జన్మించియుండెను. ఆయన వచ్చినపుడు, ఆయన జన్మకు కనీసము స్థలము లేదు. ఆయన ఏమి వాడాడో, ఆ భిన్నమైన వస్తువులు చూడమని నేను నిన్ను కోరుదును.

24 ఇప్పుడు, ఆదాము సంతతి అంతయూ దాస్యములో యున్నది. అక్కడవారు, ఏ నిరీక్షణ లేకుండా, దేవుడు లేకుండా, ఏ అవకాశము లేకుండా, ఏ కనికరము లేకుండా, వారికి సహాయపడే ఏదియు లేకుండా యున్నారు. నశించిన వారి యొక్క అడుగునయున్న ప్రాంతములు, గొప్ప శత్రువులతో, చీకటిలో

మూసివేయబడియుండెను. వారు బయటకు వచ్చే మార్గమే లేదు. ఎవరూ అక్కడ వారికి సహాయము చేయలేరు. ఏమియు జరిగించబడదు. అది సంపూర్ణమైన, మొత్తము ఒక నష్టము వలె కనబడియున్నది.

25 కాని మన నాయకుడు, మహిమ సౌధముల నుండి క్రిందికి దిగివచ్చి, నమ్రత గలవాడుగా దిగివచ్చుచున్నాడు!

26 ఏలయనగా భూమి మీదయున్న ఏ మనిషియు ఆ పని చేయలేడు. వారందరూ, లోకసంబంధుల వలె మాట్లాడుచు, ఒకే పడవలో యున్నారు. మనమందరము, "పాపములో పుట్టి, అతిక్రమములో రూపుదిద్దబడి, అబద్ధములాడుచూ లోకములోనికి వచ్చాము." మరియు మనలో ఎవరమూ ఒకరికి ఒకరము సహాయము చేయలేము. మనము ప్రతివైపున గందరగోళముగా, అందరమూ అనైక్యతతో, ఓడించబడి, మనము నిస్సహాయులుగా నిలబడ్డాము. విధులను, నియమములను మనము పాటించలేకపోయాము, వారి బలహీనతలను కనుగొంటూ, మనము దానిని చేయలేకపోయాము. మరియు మొత్తము మానవాళి నిరుపయోగముగా పడియున్నారు.

27 అంతట ఆయన వచ్చాడు, ఆయన క్రిందికి వచ్చాడు. కారణమేమనగా, "ఆయన ఆదిలో యున్నవాడు," బైబిలు చెప్పింది, "ఆయన వాక్యమైయుండెను." ఆయనే దేవుని నుండి బయలువెళ్ళిన లోగోస్. మరియు లోగోస్, ఆదియందు వాక్యమైయుండెను. మరియు ఆయన వాక్యముగా మారాడు. ఆ మహిమకరమైన ఈస్టర్ దినము, ఆయన ఆరోహణమైనప్పుడు, ఆయన వాక్యముగా మారుటయే కాదు, కాని ఆయన తన సొంత వాక్యమునకు ప్రధాన యాజకుడాయెను. ఓ, ఎలాటి మహిమకరమైన సంగతి, నెవిల్ సోదరుడా! కొంచెము ఆలోచించుము! ఆయన వాక్యము మాత్రమే కాదు, కాని తన సొంత వాక్యమునకు ప్రధాన యాజకుడైయున్నాడు. మనము దానిని ఎలా అనుమానించగలము? మనము అడిగినది, పొందియున్నామని నమ్మకుండా, మనము ఎలా ఆయన యొద్దకు నడిచివెళ్ళగలము? కారణము, ఆయన వాక్యమైయున్నాడు మరియు ఆయన వాక్యమునకు విజ్ఞాపన చేయువాడైయున్నాడు! లోగోస్ వాక్యముగా మారియున్నది, మరియు వాక్యము శరీరధారి అయ్యెను; మరియు అదే శరీరము వాక్యమైయున్నది, పైకి మహిమలోనికి స్వీకరించబడింది, మరియు ఇప్పుడు ప్రధాన యాజకుడిగా, ఆయన వాక్యమునకు, ఆయన ద్వారానే స్వయముగా, విజ్ఞాపన చేయుచున్నాడు.

28 అదే దానిని తీసుకొంటుంది! ఆ పదార్థములనే సంఘము కలిగియున్నది. ఎలాటి ఒక ఆయుధము! అక్కడ ఎన్నడూ అలాటిది ఒకటి అక్కడ యుండి యుండలేదు. ఆయన వాక్యమైయున్నాడు. ఆయన వచ్చినపుడు, ఆయన ఒక పశువుల తొట్టెలో జన్మించాడు. ఆయన, ప్రేమ అను ఆయుధమును వాడుటకు వచ్చాడు, ప్రేమ, ప్రపంచమును జయించుటకు; సైనికుల తుపాకీ గుళ్ళతో కాదు, మర తుపాకులతో, యుద్ధ ట్యాంకులతో కాదు, కాని ఆయన ఒక భిన్నమైన పద్ధతిలో వచ్చాడు. ఆయన ప్రేమ రూపములో వచ్చాడు. ఆయన దేవుని యొక్క ప్రేమయైయున్నాడు.

29 ఒకసారి, ఒక చిన్న బాలుడుగా యున్నప్పుడు, నేను ఈలాగు తలంచేవాడిని, అదేమనగా క్రీస్తు నన్ను ప్రేమించాడు, కాని దేవుడు నన్ను ద్వేషించాడు;

కారణమేమనగా క్రీస్తు నా కొరకు చనిపోయాడు, కాని దేవుడు ఏదో వ్యతిరేకముగా నాపై కలిగియున్నాడు. నేను కనుగొనినదేమనగా క్రీస్తు దేవుని హృదయమైయున్నాడు, "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు, విశ్వాసముంచు ప్రతివాడును, నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."

30 మొదటిగా, ఆయన జయించుటకు వచ్చాడు. మరియు దయ్యము లోకములో యుంచినది ద్వేషమైయున్నది. ఆయన ద్వేషమును జయించుటకు వచ్చియున్నాడు. మనము మన యుద్ధములలో, లోకసంబంధమైన యుద్ధములను జయించినపుడు, అది ఎల్లప్పుడు, ఎడతెగకుండా, ఒక ద్వేషమును మిగుల్చుతుంది; కారణమేమనగా, ఆ సంబంధమైన యుద్ధములు శత్రువునకు సంబంధించియున్నవి. కాని ద్వేషము జయించుటకు, ప్రేమించబడలేని వారిని ప్రేమించుటకు, క్రీస్తు ప్రేమతో వచ్చియున్నాడు. ఆయన ఒక వేరైన ఆయుధముతో వచ్చాడు. ఆయన తన్నుతాను తగ్గించుకున్నాడు, మరణమును భరించుటకు, ఒక మాదిరిని ఇచ్చుటకు, "దూతలకంటె కొంచెము తక్కువగా చేయబడ్డాడు." ఆయన ఈ భూమి మీద యున్నప్పుడు, ఆయన మనుషుల మధ్య నడిచాడు.

31 ఆయన రోగమును స్వస్థపరచినపుడు, ఆయన యుద్ధ ఆయుధములను రుజువుచేశాడు. అయిదు రొట్టెలు మరియు రెండు చేపలను తీసుకొని, ఆయన ఐదువేల మందికి ఆహారము పెట్టినపుడు, అక్కడయున్న ప్రతి అణువుపై ఆయనకు అధికారమున్నదని, ఆయన రుజువు చేశాడు. ఆయన చేపలను ఎదిగించుటయే గాక, వండిన చేపలుగా ఎదిగించెను. ఆయన రొట్టెలలోయున్న గోధుమను ఎదిగించుటయేగాక, ఆ రొట్టెలలోని గోధుమలను వండినవిగా ఎదిగించెను. అది చూపునది యేమనగా, ఆయన గొప్ప బలిష్ఠుడైన జయశాలియై యున్నాడు! ఆయన బావి నుండి నీటిని పొందుటయే కాదు, కాని ఆ బావి నీళ్ళను ద్రాక్షారసముగా తయారుచేసెను. జయించుటకు ఆయన శక్తిని కలిగియున్నాడని, ఆయన రుజువు చేశాడు. ఆయన ప్రేమించాడు, ఆయన ఆయుధము ప్రేమయైయుండెను. ఇప్పుడు గమనించండి.

32 ఆయన దానిని చేసిన తరువాత, ఆయన ఒక దినమున లాజరు సమాధి నొద్ద నిలబడియున్నాడు, అతడు అక్కడ నాలుగు దినముల క్రితము సమాధి చేయబడిన మనిషై యున్నాడు. అక్కడ యున్నవారు, "అతడు ఇప్పుడు వాసన కొడతాడు," అన్నారు. అతని ముక్కు రాలిపోయింది, మరియు మట్టిపురుగులు దానిగుండా ప్రాకుచున్నవి. యేసు అక్కడ నిలబడి, ఒక బలిష్ఠుడైన జయశాలిగా, ఆయన అక్కడ నిలబడియుండగా, ఆయన మరియ, మార్తలతో అన్నాడు, "'నీవు కేవలము నమ్మినట్లైతే, దేవుని యొక్క మహిమను చూస్తావని,' నేను నీకు చెప్పలేదా?" కేవలం ఆయన చెప్పడం ద్వారా పొందుకొన్నాడు ("మా సోదరుడు చనిపోయాడని," వారు ఆయనకు చెప్పనిచ్చిన తరువాత), ఆయన అన్నాడు, "పునరుత్థానమును, జీవమును నేనే! నాయందు విశ్వాసముంచువాడు, ఆయన చనిపోయినను తిరిగి లేచును. మరియు బ్రతికి నాయందు విశ్వాసముంచువాడు, ఎన్నటికినీ చనిపోడు. అది నిత్యమని, ఆ ధన్యమైన శక్తి నాలో నివసిస్తున్నదని నేను మీకు చెప్పలేదా?" ఆయన కేవలము ఒక మాట చెప్పువాడు మాత్రమే కాక, ఆయన

చెప్పిన ప్రతిమాటను నెరవేర్చువాడైయున్నాడు, ఏలయనగా ఆయన బలిష్ఠుడైన జయశాలియైయున్నాడు.

33 ఒక మనిషిగా, మానవ శరీరములో ముసుగు వేయబడి, ఆయనలో నివసిస్తూ, వెనుక పట్టుకొనియున్నాడు, కాని అక్కడ లోపల నివసించినది, ఆ గొప్ప బలవంతుడైన, సర్వశక్తిగల దేవుడు తప్ప ఎవరునూ కాదు. ఆయన తిరిగి సృజించగలడు. ఆయన క్రొత్త వాటిని సృజించగలడు. ఆయన మాట్లాడగలడు. మరియు ఆ క్షణములోనే ఆయన అడిగినది ఇవ్వబడుతుంది. కానీ, ఆయన తన్నుతాను తగ్గించుకొన్నాడు, ఆయన తక్కువగా ఉంచుకొన్నాడు. ఆయన ఒక మాదిరిని ఇవ్వగోరాడు. ఆయన సరియైన రకము జయశాలిగా ఉండగోరాడు, ఆయన అదేయైయున్నాడు. ఇప్పుడు, ఆయన తన్నుతాను ఆ విధముగా రుజువుచేసుకొన్నాడు.

34 నేను తరచుగా నా కూటములలో చెప్పియున్నట్లుగా, బహుశా ఈ చిన్న గుంపు ప్రజల మధ్యలో, ఈ చక్కని ఈస్టర్ ఉదయమున, అది ఒక సాక్ష్యముగా యుంటుంది. ఒక నిర్ణీతమైన సంఘశాఖకు చెందిన స్త్రీ, అక్కడ యున్నది, వారు ప్రభువైన యేసు రక్తమునందు విశ్వాసముంచుటను నమ్మరు. "రక్తము చిందించబడకుండా, పాపక్షమాపణ లేదు." ఆ మనిషి సరిగ్గా ఒక ప్రవక్త అని, ఒక అద్భుతమైన మనిషి అని, నేను ఆయనను దైవముగా చేశానని ఆమె నాతో అన్నది. నేనన్నాను, "ఆయన దైవమైయున్నాడు. ఆయన దేవుడై యున్నాడు."

ఆమె అన్నది, "నీవు ఆయనను ఎంతో గొప్పవాడిగా చేయుటకు ప్రయత్నించుచున్నావు."

35 నేనన్నాను, "ఆయన గొప్పతనమును వ్యక్తపర్చుటకు, అక్కడ ఏ మాటలు లేవు!" మనిషి నాలుక దానిని వ్యక్తపర్చుటను ఎన్నడూ కనుగొనలేదు!

36 మొన్నటి దినమున, వాషింగ్‌టన్ డి.సి నుండి వచ్చిన ఒక దౌత్యవేత్తతో మాట్లాడుచున్నాను, మేము అల్పాహారము కొరకు కూడిన స్థలములో అతడు ఒక చిన్న సాక్ష్యమును చెప్పాడు, అతడన్నాడు, "బ్రెన్‌హాం సోదరుడా, నా జీవితమంతా, నేను ఒక లూథరన్‌గా యున్నాను. కానీ," అతడన్నాడు, "మొన్నటి దినము, ఒక పాతకాలపు ఉజ్జీవ కూటానికి హాజరయ్యాను," అతడన్నాడు, "నేను వేదికనొద్ద మోకరించి, దేవునితో ఒక అనుభవమును పొందాలనుకొన్నాను." అతడన్నాడు, "నేను నా మోకాళ్ళపై యుండగా..." ఇప్పుడు, ఈయన వాషింగ్‌టన్ లోని ఒక దౌత్యవేత్త, అధ్యక్షుడైన కూలెడ్జ్ క్రింద సహితము పనిచేసినవాడు. అతడు "పైకి చూసినపుడు," అతడన్నాడు, "నేను యేసును దర్శనములో చూశాను." అతడన్నాడు, "నేను తొమ్మిది భిన్నమైన భాషలను ధారాళముగా మాట్లాడగలను." "కానీ ఈ తొమ్మిది భాషలలో, ఒక్కమాటను నేను కనుగొనలేకపోయాను." అతడన్నాడు, "నేను నా చేతులను పైకెత్తాను, నేను మాట్లాడుటకు, ఒక క్రొత్త భాషను ఆయన నాకు ఇచ్చాడు." అతడన్నాడు, "నేను సరిగ్గా ఆయన మహిమను చూసియున్నాను."

37 ఈ స్త్రీ నాతో అన్నది, "బ్రెన్‌హాం సోదరుడా, యేసు ఒక మనిషి తప్ప, ఒక ప్రవక్త తప్ప ఏమీ కాదు."

నేనన్నాను, "నా సహోదరీ, 'ఆయన దేవుడై యున్నాడు.'"

38 ఆమె అన్నది, "నీవు ఆయనను దైవముగా చేస్తావు, కాని ఆయన కాదు." కాబట్టి ఆమె అన్నది, "లాజరు సమాధి నొద్దకు వెళుతూ, 'ఆయన ఏడ్చాడు,' అని బైబిలు చెప్పింది."

39 నిశ్చయముగా, ఆయనే దేవుని హృదయమైయున్నాడు. మనము బాధపడినట్లుగా ఆయన కూడా బాధపడ్డాడు. మనము శరీరమై యున్నట్లుగా, ఆయన కూడా శరీరమై యున్నాడు. ఆయన తన శరీరములో, మనము చేయువాటినే, అవే కోర్కెలను భరించియున్నాడు. ఇంకనూ, ఒక పరిపూర్ణమైన అర్పణగా, ఆయన దానిని చేయవలసియుండెను. ఆయన చేశాడు. అయితే నేను చెప్పాను...

ఆమె అన్నది, "లాజరు సమాధినొద్దకు వెళుతూ ఆయన ఏడ్చాడు."

40 నేనన్నాను, "కాని, ఓ, స్త్రీ, అది నిజము. ఆయన ఏడుస్తున్నపుడు, ఆయన ఒక మనిషైయున్నాడు. కాని ఆ సమాధి ప్రక్కన నిలబడినపుడు, అక్కడ మృతుడు, నిశ్శబ్దముగా ఉంచబడియున్నాడు; అక్కడ ఒక కుళ్ళిపోయిన దేహము, ఒక రుమాలుతో చుట్టబడి యుంచబడింది; 'రాయిని తొలగించండి,' అని ఆయన చెప్పినపుడు, ఆయన తన చిన్న శరీరమును నిటారుగా చేసుకొని, 'లాజరూ, బయటకు రా!' అన్నాడు. మరియు నాలుగు రోజుల క్రితము చనిపోయియున్న మనిషి, తన పాదములపై తిరిగి నిలబడ్డాడు."

41 అది ఏమిటి? కుళ్ళు తన యజమానిని గుర్తించును. ఆత్మ దాని యజమానిని గుర్తిస్తుంది. ఆ గొప్ప బలిష్ఠుడైన జయశాలి, మరణముపై, పరలోకముపై మరియు పాతాళముపై ఆయన శక్తిని కలిగియున్నట్లు రుజువుచేశాడు.

42 నిశ్చయముగా, అది మన హృదయమును పులకింపచేస్తుంది! మీరు పళ్ళెములను వాయించుటను గూర్చి, బూరలను ఊదుటను గూర్చి మాట్లాడండి? ప్రపంచము తప్పక ఒక సునాదములో, ఇదివరకు ఎన్నడూ యుండనట్లుగా, కేకలువేస్తూ, అరుస్తూ ప్రజలు యుండవలసియున్నారు, కారణమేమనగా, ఇది ఆయన చివరి శత్రువుని జయించిన ఒక జ్ఞాపకార్థ దినము, మరియు బంధీలుగా యున్న మనలను స్వతంత్రులుగా చేశాడు.

43 అవును, ఆయన ఒక మానవుడు. అది నిజము. ఆయన ఒక మనిషిగా రుజువు చేయబడ్డాడు, మరియు ఆయన దేవునిగా రుజువు చేయబడ్డాడు. ఒక రాత్రి...

44 ప్రచండమైన గొప్ప సముద్రము, అది వేల జీవితములను పిలిచియున్నది. బహుశా ఈ ఉదయము, ఇక్కడ యున్న తల్లులైన మీలో కొందరు, మీ పిల్లలు అదిగో, ఆ ప్రచండమైన సముద్రములో చనిపోయియున్నారు, బహుశా ఈ ప్రపంచములోని విశాలమైన యుద్ధ పొలములలో, అలల క్రింద మునిగిపోయి యుంటారు. మీ ప్రియులైన కొందరు ఆ బయట, బహుశా సముద్రములో యున్నారు.

45 కాని ఒక రాత్రి ఆయన చిన్న పడవలో పరుండియున్నాడు, అలలు సముద్రము మీద, చుట్టూ బిరడా వలె ఎగసి పడుతున్నాయి. అప్పుడు ఆయన తన పాదమును పడవ అమరముపై యుంచి, ఆయన పరలోకము వైపు చూసి, "సమాధానము," అన్నాడు. మరియు అలలతో, "నిమ్మళించుము!" అని అన్నాడు. ఆ బలమైన

సముద్రము, కనీసము ఒక ముడుత అక్కడ లేకుండా, చదును చేయబడింది. నిశ్చయముగా, ఆయన అదేయై యున్నాడు!

46 అది నిజము, ఆయన ఒక మనిషి వలె ఆకలిగొన్నాడు. ఆ పర్వతము మీద నుండి దిగి వస్తూ, ఆయన ఆకలిగొని, ఏదైనా తినటానికి ఆ చెట్టు వైపు చూశాడు, ఆయన ఒక మనిషి. కాని ఆయన ఐదు రొట్టెలు, రెండు చిన్న చేపలను తీసుకొని, ఐదువేలమందికి ఆహారము పెట్టినపుడు, ఆయన ఒక మనిషి కంటే ఎక్కువైనవాడు.

47 ఆయన పందొమ్మిది వందల సంవత్సరముల క్రితము చనిపోయినపుడు, మొన్నటి దినము, సిలువ మీద వ్రేలాడుచూ, కనికరము కొరకు మొర్రపెట్టాడు, “నా దేవా, నా దేవా, నన్ను ఎందుకు విడిచితివి?” ఆయన ఒక మనిషి వలె చనిపోయాడు. పందొమ్మిది వందల సంవత్సరముల క్రితము, ఈ ఉదయమున, ఆయన ఏమైయున్నాడో రుజువు చేశాడు! మరణము మరియు పాతాళము యొక్క బంధకములను కోసివేసి, ఆయన తన మెస్సీయా స్థానమునకు, చివరి ముద్రను ఇచ్చాడు, మరియు సమాధి నుండి జయోత్సాహముతో లేచియున్నాడు, “నేను సదాకాలము జీవించుచున్నాను! మరియు నేను జీవించుచున్నందున, మీరు కూడా జీవిస్తారు!”

48 అక్కడ జయశాలి యున్నాడు! మీరు చేతి రుమాళ్ళను ఆడించుటను గూర్చి, ఊపుటను గూర్చి మాట్లాడండి? మనము కేకలు వేయుచున్నందున, పరుగెత్తుచున్నందున, బిగ్గరగా అరచుచున్నందున, మనము వెర్రివారమని ప్రజలంటారు. వారు ఎన్నడూ పరలోకము యొక్క విజయ కంపనములను స్పృశించియుండలేదు, అదేమనగా, “యుద్ధము సమాప్తమైనది!” మన బలిష్ఠుడైన జయశాలి, ప్రతి విజయమును గెలిచాడు! ఈ ఉదయమున, తాకబడనివాడుగా, ఒక్కడుగా నిలబడియున్నాడు!

49 ఆయన భూమి మీదకు వచ్చినపుడు, వారు ఆయనకు ఇవ్వగలిగే అతి హీనమైన పేరు, “ఒక మూఢుడు,” అని ఆయనను పిలిచారు. వారు ఆయనను బయల్జెబూబు అని, “దయ్యములకు అధిపతి” అని పిలిచారు. అది యథార్థము. ఈ భూమి మీద ఒక అతి పల్లపు పట్టణమైన యెరికోకు వెళ్ళి, అక్కడయున్న అతిచిన్న మనిషిని చూచుటకొరకు, వంగియున్నాడు. కాని పందొమ్మిది వందల సంవత్సరముల క్రితము, దేవుడు ఆయనను లేపియున్నాడు! మనిషి ఆయనకు చేసినది అదియే. కానీ, ప్రేమ అను ఆయుధముతో, ఆయన ప్రతి దయ్యమును జయించాడు.

50 దేవుడు ఆయనను ఎంత ఉన్నతముగా హెచ్చించియున్నాడనగా, భూమి మీదను మరియు పరలోకమందును, అన్ని నామములకు పై నామమును ఆయనకు ఇచ్చియున్నాడు. పరలోకమందున్న ప్రతి నామము, “యేసు” నామము ముందు వంగుతుంది! ప్రతి దూత, ప్రతి చక్రవర్తి, సమస్తమూ “యేసు” నామమునకు వంగవలెను! ప్రతి నాలుక ఆయనను ఒప్పుకొనాలి, ప్రతి మోకాలు ఆయనకు వంగాలి. ఆయన ఎంత ఉన్నతమైన స్థలమునకు ఆరోహణమై యున్నాడనగా, చివరకు ఆయన ఆకాశములను చూచుటకు క్రిందికి చూశాడు. అదే బలిష్ఠుడైన జయశాలి! ఆయనే దానిని చేశాడు! గతరాత్రి మనము కలిగియున్న తరువాత, ఆయన భూమిని విడిచిపెట్టాడు, ఆయన మరణము యొక్కయు

పాతాళము యొక్కయు తాళపు చెవులను, తన ప్రక్క వ్రేలాడదీసుకొన్నాడు, ఆమేన్, "భయపడవద్దు, నేను మృతుడనైతినిగాని, యుగయుగములకు సజీవుడనైయున్నాను. మరియు" (మరియు అనగా కలిపివేయు మాట), "మరియు మరణము యొక్కయు, పాతాళము యొక్కయు తాళపు చెవులను, ఇక్కడే వ్రేలాడదీసియుంచాను." ఒక జయశాలిని గూర్చి మాట్లాడండి! "మరియు, నేను జయించినందున, మీరు ప్రయాణము చేయుటకు మాత్రమే, నేను రాజమార్గమును తయారుచేశాను."

51 మనిషి పరలోకము నుండి తృణీకరించబడ్డాడు, రాజ మార్గము మూసివేయబడింది. అక్కడ రాజమార్గము లేదు. కాని, ఎక్కడైతే రాజమార్గము లేదో, అక్కడ ఒక రాజమార్గమును ఏర్పరచుటకు ఆయన వచ్చాడు. ఓ, అయ్యో! మొదటి వరుస అనుమానపు దయ్యాలు, తరువాత వరుస పక్షపాతము, తరువాత స్వార్థము; ఈ భూమి ఎన్నో వరుసల దయ్యపు శక్తులతో కప్పబడియున్నది; తరువాత వ్యాధి, రోగములు. కాని ఆయన పరలోకమునకు ఆరోహణమగుట ప్రారంభమైనపుడు! గతరాత్రి మనము, ఆయన పాతాళము నుండి బయటకు వచ్చుట చూశాము, మరణము మరియు పాతాళము యొక్క తాళపు చెవులతో. ఈ ఉదయమున మనము ఆయన పైకి వెళ్ళుటను చూస్తున్నాము. హల్లెలూయ! ఆయన లేచినపుడు, ఆయన విజయము పొందాడు. ఆయన పైకి వెళ్ళుచుండగా, మనిషిని పట్టుకొనియున్న ప్రతి దయ్యపు శక్తిని ఆయన విరుగగొట్టాడు. ఆయన ఆరోహణుడై, మనుషులకు వరములనిచ్చాడు, పరిశుద్ధాత్మ యొక్క వరములు. బలిష్ఠుడైన జయశాలి! ఆయన అక్కడే ఈ ఉదయమున, నిలబడియున్నాడు! మరియు ఆయనకు మరియు విశ్వాసికి మధ్య, నీతిమంతులు నడిచే, ధన్యమైన పరిశుద్ధ రాజమార్గమున్నది. తప్పించుకొనే ఒక మార్గము కాదు. మహిమ నుండి క్రిందికి ఒకే వరుస కోయబడింది. దయ్యపు శక్తుల యొక్క వసారాల గుండా ఆయన నడిచినపుడు, ఆయన రక్తపు పాదముద్రలను విడిచిపెట్టాడు, మరియు మార్గమంతటి గుండా వెళ్ళుటకు మనకొరకు ఒక రాజ మార్గమును సిద్ధము చేశాడు. బలిష్ఠుడైన జయశాలిగా, ఈ ఉదయమున, మనకొరకు సిద్ధము చేశాడు!

52 ఆయన ప్రజలు ఒక సునాదమును కలిగియున్నారు. వేలకొలదిసార్లుగా, వేలకొలదిమంది, ప్రపంచమంతటా, జయోత్సవమును చేయుచున్నారు.

53 ఈ పాత, చల్లని నామకార్ధ సంఘములో చేరుటను నేను గమనించియున్నాను. ఎవరో దానిని చెప్పుట నేను ఊహించగలను...దాని యొక్క అసమ్మతిని నేను మీకు చూపిస్తాను.

54 మొదటి ప్రపంచ యుద్ధము ముగించబడిన వెంటనే, ఒక గ్రేహౌండ్ బస్ నుండి, ఒక వర్తమానము వీధి గుండా వస్తున్నది. వారన్నారు, "ఆ శబ్దమంతా ఏమిటి? అదంతా ఏమిటి?"

55 వారిలో ఒకరన్నారు, "ఇక్కడ చూడు, ఇదిగో వార్తాపత్రిక. యుద్ధము ఇప్పుడే ఆగిపోయింది." ప్రతిఒక్కరూ అరుస్తూ కేకలు వేస్తున్నారు.

56 కాని ఒక స్త్రీ అన్నది, "ఓ, అయ్యో, ఎందుకు అది ఆ రీతిగా అంతమయింది?" అన్నది, "అది ఇంకా కొన్ని దినములు కొనసాగియుంటే బాగుండేది," అన్నది,

“యోహాను, నేను సుళువైన వీధిలో కూర్చొండియుండేవారము.” అన్నది, “మనము అక్కడ కూర్చొండియుండేవారము.”

57 ఒక మనిషి ఆ బస్సు వెనుక తొణుకుచున్నాడు; ఆ స్త్రీని దరిదాపుగా బస్ ద్వారము నుండి విసిరివేశాడు. పోలీసువారు అతనిని అరెస్టు చేసినపుడు, అతడన్నాడు, “నేను ఆ పని చేయుటకు కారణమేమనగా,” అతడన్నాడు, “ఆమె పట్టించుకొనేవారు అక్కడ ఎవ్వరును లేరు. కాని నేను ఇద్దరు బాలురను నేను యుద్ధ భూమిలో కలిగియున్నాను.” “అందుచేత నేను నా ఉద్రేకమును ఆపుకొనలేకపోయాను.”

58 ఓ, సోదరుడా! అదిగో అక్కడ నా తండ్రియున్నాడు. అదిగో అక్కడ నా ప్రియులు యున్నారు. యేసు జయించినపుడు, అది నాకు ఒక విషయమై యున్నది. నేను భార్యను కలిగియున్నాను. నేను ఒక బిడ్డను కలిగియున్నాను. నేను నా ప్రియులను కలిగియున్నాను. ఆ గొప్ప, బలిష్ఠుడైన జయశాలి! నీవు నన్ను “పరిశుద్ధ రోలరు,” లేక ఒక “మూఢ భక్తిగలవాడు,” అని, నీవు ఏమని పిలిచినా పరవాలేదు. కాని, నేను ఆ గొప్ప యుద్ధమును గూర్చి తలంచుచున్నప్పుడు, అది పరిష్కరించబడినది, వెల చెల్లించబడింది, విజయము గెలవబడింది. యేసు మృతులలో నుండి లేచాడు, ఆయన మెస్సీయా తత్వమునకు చివరి ముద్ర, అది అంతయూ సమాప్తమైయున్నది. ఈ ఉదయమున, మరణము యొక్కయు మరియు పాతాళము యొక్కయు తాళపు చెవులతో, ఆయన సజీవుడైయున్నాడు. అదిగో ఆ సరిహద్దు ఆవల, నా ప్రియులను నేను కలిగియున్నాను. నేను ఈ గొప్ప, పాత రాజమార్గములో యున్నాను, వారిని చూచుటకు పైకి నడుచుచున్నాను. నేను వెర్రివాడనని తలంచవద్దు. ఓ, నాకు ఎంతో సంతోషముగా యున్నది, కారణము అది అంతయూ పరిష్కరించబడింది! అది పూర్తిచేయబడినది.

> జీవించుచూ, ఆయన నన్ను ప్రేమించాడు; మరణిస్తూ, ఆయన నన్ను రక్షించాడు;
> సమాధి చేయబడి, నా పాపములను దూరముగా మోసికొని వెళ్ళాడు;
> తిరిగిలేస్తూ, ఆయన నన్ను శాశ్వతముగా ఉచితముగా స్వతంత్రుడుగా చేశాడు;
> ఒక దినమున ఆయన వస్తున్నాడు, ఓ మహిమకరమైన దినము!

59 ఈ ధన్యమైన ప్రాచీన పరిశుద్ధాత్మ బాప్తిస్మము, ఈ అద్భుతమైన పాత రాజమార్గము గుండా నడిపించుటకు యున్నది, ఓ, అది ఎంత మహిమకరమైనది! దానిని గూర్చి నేను ఎన్నడైనా ఎలా సిగ్గుపడతాను? ఈలాగున చెప్పుచూ, ఈ ఉదయమున, నేను పరిశుద్ధ పౌలుతో నిలబడతాను, “యేసుక్రీస్తు యొక్క సువార్తను గూర్చి, నేను సిగ్గుపడువాడను కాదు, ఏలయనగా అది రక్షించబడువారికి దేవుని శక్తియైయున్నది.” అది రోగముపై శక్తి కలిగియున్నది. అది మరణముపై శక్తిని కలిగియున్నది. అది సమాధిపై శక్తిని కలిగియున్నది.

60 ఆ దృఢమైన, వృద్ధ అపొస్తలుడు, ఆయన మార్గము యొక్క అంతమునకు వచ్చినపుడు, వాళ్ళు అతనికి ఒక సమాధిని త్రవ్వారు, ఆయన ముఖము ముందు మరణము ఎదురుగానున్నది, దాని ముఖము ముందే అతడు తిన్నగా నవ్వాడు.

అతడన్నాడు, "మరణమా, నీ ముల్లు ఎక్కడ? సమాధి, నీ విజయమెక్కడ?" తరువాత దేవునికి స్తుతులు చెప్పియున్నాడు, "అయిననూ మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా జయమును అనుగ్రహించుచున్న దేవునికి, స్తోత్రము కలుగునుగాక!"

61 ఎన్నడైనా జీవించిన అతి గొప్ప జయశాలి, ఎన్నడైనా మరణించిన అతిగొప్ప జయశాలి, ఏలయనగా ఆయన మాత్రమే జయించగలడు; మరణించి, మరణమునే జయించి, విజయోత్సాహముతో తిరిగి లేచాడు! ఆయన ఏమైయున్నాడో, ఆయన రుజువు చేశాడు. అది ఆయన మెస్సీయా తత్వమునకు చివరి ముద్రయైయున్నది.

62 ఇప్పుడు, ఒకవేళ, ఈ ఉదయమున, ఒక నులివెచ్చని, సంఘ సభ్యుడు యున్నట్లైతే, మరియు యుద్ధము సమాప్తమైనదనే సంతోషాన్ని నీవు ఎరుగవు. ప్రజలు, ఆనందిస్తూ, కేకలు వేస్తూ, ఏడుస్తున్నారు! నీవంటావు, "వారితోయున్న ఇబ్బంది ఏమిటి?" అది ఒక ముగించబడిన కార్యమని వారికి తెలుసు. అది అంతయూ సమాప్తమైయున్నది! నిశ్చయముగా! మనము [బ్రెన్హాం సోదరుడు చప్పట్లు కొట్టుచున్నారు—సంపా.] బ్యాండ్లను వాయించుచున్నాము. మనము బూరలతో కేకలు వేయుచున్నాము, మరియు సువార్త బయటకు వెళ్ళుచున్నది. దేవుని యొక్క మహిమ మరియు శక్తి తెలియపర్చబడింది. అది ఒక ముగించబడిన కార్యము, ఒప్పందము సంతకము చేయబడినది; దేవునికి మహిమ, క్రీస్తు తన స్వరక్తముతో దానిని సంతకము చేశాడు! యుద్ధము సమాప్తమైనది. విజయము గెలవబడింది. నేను దానిని ఎన్నడూ జయించలేదు; ఆయన దానిని జయించాడు! దానిని గూర్చి సరిగ్గా నేను ఆనందించుచున్నాను. అయ్యో!

63 ఈ పిల్లలలో కొందరు, విదేశములనుండి తిరిగి వస్తూయుండగా, వాళ్ళు నాతో చెప్పారు, ఆ ఓడ న్యూయార్క్ పట్టణములోనికి వచ్చినపుడు, అది ఓడ రేవునకు వచ్చియుండగా, వాళ్ళు అక్కడ, ఆ స్వేచ్ఛా ప్రతిమను చూశారు. నీవు చూసే మొదటిది, పైకి నిలబడియున్న అదే. వాళ్ళు పైకి లేచి, వారిలో కొందరు కుంటి సైనికులు దానిని చూడగలుగునట్లు, ఓడ పై భాగానికి వచ్చారు. వారు ఆ స్వేచ్ఛా ప్రతిమను చూచుట ప్రారంభించినపుడు, వాళ్ళు ఏడ్చుట ప్రారంభించారు. వాళ్ళు ఏడ్చారు. వారు దానికి సహాయము చేయలేరు. ఒక గొప్ప పెద్ద వ్యక్తి అక్కడ నిలబడి, ఒక గొప్ప కరుకైన చేతులను కలిగిన మనిషి, అతడు వణుకుచూ, బహుగా కంపించిపోవుచున్నాడు. వారు వారి ఉద్రేకములను ఆపుకొనలేకపోయారు. ఎందుచేత? అది స్వేచ్ఛ యొక్క గురుతై యున్నది. సరిగ్గా ఆ స్వేచ్ఛా ప్రతిమ వెనుక...వారి తండ్రి, తల్లి, ప్రియులు, ప్రియమైన వారు, భార్యలు, పిల్లలు, దానివెనుక నిలిచి, ఈ భూమి మీద యున్నవారందరు, వారికి ఎంతో ప్రియమైనవారు. వారు సరిగ్గా లోనికి నడువక ముందు, అది ఒక స్వేచ్ఛా దేశమని, మరియు సాహసవంతుల గృహమని వారు గుర్తించియున్నారు. నిశ్చయముగా, ఆ పాత జెండా ఎగురుచుండగా, అది నీ ఉద్రేకములను కుదిపివేస్తుంది. గాయములు పొందిన ఒక సైనికుడు, ఓడ రేవులోనికి వచ్చుటను గూర్చి ఆలోచించండి! నిశ్చయముగా, అది ఒక అద్భుతమైన సమయము.

64 కాని, ఓ, సోదరుడా, ఈ ఉదయములలో ఒక ఉదయమున, ఆ ప్రాచీన సీయోను ఓడ ఈలవేస్తుంది, మరియు నేను అక్కడ ఆ పాత కరుకైన

సిలువ చిహ్నమును చూస్తాను! ఆ ప్రాచీన బూడిదరంగు జెండాలపై గాలులు వీస్తూయుండగా, ఆమె మరణపు పొగమంచు గుండా కదులుచుండగా, అది ఎలాటి విజయముగా యుంటుంది! ఎందుకు, ఆశ్చర్యము కాదు, మన ఉద్రేకములను మనము నిమ్మళముగా ఉంచుకొనలేము! ఏదో సంభవించియున్నది; మనము సహ-పౌరులమయ్యాము. అది ముగించబడింది.

65 వారు, రెండు ఆధార స్తంభముల మధ్య, ఆస్ట్రేలియాలోని ఆ గొప్ప వంతెనను, తూర్పు నుండి పశ్చిమానికి, సిడ్నీ నుండి దక్షిణ సిడ్నీకి, వంతెనను నిర్మించినపుడు...వాళ్ళు దేశమంతటా, ఆ వంతెన నిర్మించు మనిషి కొరకు, ఎలా ప్రయత్నించియున్నారో. ఆ పని ఎంతో గొప్పది, 'కారణము ఎవరూ దానిని చేయలేరని వారన్నారు. చివరగా, ఇంగ్లాండు దేశము నుండి ఒక మనిషి వచ్చి, "నేను ఆ పనిని చేస్తాను," అని అన్నాడు. అతడు ఆ పని చేయుటకు అక్కడకు వెళ్ళినపుడు, ఆ బ్రిడ్జ్ లోనికి వెళ్ళబోయే ప్రతి బోల్టును అతడు పరీక్షించాడు. కారణమేమనగా అతని పేరు ప్రతిష్ఠలు, పందెముగా ఒడ్డ బడియున్నవి. అక్కడయున్న మట్టినంతా, దానిలోనికి వెళ్ళే సమస్తమును అతడు పరీక్షించాడు. అతడు చుట్టూ వెళ్ళి, కనుగొనగలిగే శ్రేష్ఠమైన పనివారిని కనుగొన్నాడు; అతడు శ్రేష్ఠమైన మెకానిక్‌లను, శ్రేష్ఠమైన రసాయన శాస్త్రవేత్తలను, అతని చుట్టూ యున్న, అతి శ్రేష్ఠమైన సమస్తమును కనుగొన్నాడు. మరియు, చివరగా, ఆ బ్రిడ్జ్ నిర్మాణము పూర్తి చేయబడినపుడు, ఆమె తప్పక పరీక్షించబడవలసిన రోజు వచ్చింది.

66 విమర్శకులంతా ఒక వైపున నిలబడి, వారన్నారు, "అది నిలబడదు. అది క్రిందకు ఊగిపోతుంది. అది అంతా ఎంతో ఇసుకతో యున్నది."

67 కాని, అతడు దానిని ఎంతో, ఎంతో, ఎంతో, ఎంతో లోతుగా త్రవ్వాడు. అతనికి నమ్మకమున్నది. సమస్తము పరీక్షించబడియున్నదని అతడు ఎరిగియుండెను. అతడన్నాడు, "ఈ వైపు నుండి ఆ వైపునకు నేనే, నా మొదటి ప్రయాణము చేస్తాను." మరియు అతడు బ్రిడ్జ్ మీద నడుస్తుండగా, అతని ముందు పట్టణ మేయరు ఉన్నాడు, ఆ విధముగా వెనుక; పెద్ద రైలు బళ్ళు, ఆ బ్రిడ్జిని కుదిపివేస్తూ, ఆరు పంక్తులుగా, ఆ వైపు నుండి, ఈ వైపునకు బ్రిడ్జి మీద వస్తున్నవి. దానిని నిర్మించిన ఆ గొప్ప మనిషి, ఈ రీతిగా, ఊరేగింపుగా వెళ్ళుచున్న ఈ గొప్ప జనసమూహము ముందు నడుస్తున్నాడు, "అది పడిపోయినట్లైతే, నేను దానితో యున్నాను." కాని అతడు నమ్మకమును కలిగియున్నాడు.

68 ఆయన సంఘమును తయారు చేసినపుడు, మన ధన్యుడైన ప్రభువు ఆ విధముగానే చేసియున్నాడు! దానిలోనికి వెళ్ళే సమస్తమును, ప్రతి బోల్టును ఆయన పరీక్షించాడు, ఏలయనగా అది తప్పక రక్తముతో కడుగబడాలి! ఆ విమర్శకులలో ఒకడు, అక్కడ నిలబడి, ఇలా అన్నాడు, "ఆ పరిశుద్ధ రోలర్ల గుంపు, వారు దానిని చేయలేరు." ఈ మహిమకరమైన దినములలో ఒక దినమున! ఈ గొప్ప, బలిష్ఠుడైన జయశాలి, జయముతో, మన ముందు నడుస్తున్నాడు! ఆమె కంపించి, ఏమి చేస్తుందో చెయ్యనివ్వండి. దానిలో అక్కడ ఒక్క తడబడుటలేదు, ఎక్కడా యుండదు, కారణము ఆయన మార్గమును తయారుచేశాడు, దానిని సంపూర్తి చేశాడు. నిశ్చయముగా!

69 ఈ రోజున మనము ప్రజల యొక్క షరతుల మీద ఆలోచిస్తూ, మన మనసును లోకసంబంధమైన వాటిపై ఉంచుచున్నాము. కాని నీకు ఒక విషయమును

చెప్పనిమ్ము, సోదరుడా, సువార్తను గూర్చి ఎన్నడూ సిగ్గుపడవద్దు! ఓ, సోదరుడా, నేను ఒక పాతకాలపు, తిరిగి జన్మించిన, దేవుని యొక్క ఆత్మతో, పరిశుద్ధాత్మతో తిరిగి జన్మించిన వ్యక్తిని. నేను ఆ విధానములో జన్మించియున్నాను, నేను ఎన్నడైనా యుండగోరునది, నేను యుండేది అంతవరకే.

70 ఒకసారి, ఈ మధ్యనే, ఒక పాప ఒక కాలేజికి వెళ్ళియున్నది. ఆ పాప ఒక చక్కని చిన్న బాలిక. కాని ఆమె ఇంటికి తిరిగి వచ్చినపుడు, ఆమె తన కాలేజి ఉద్దేశ్యములలో కొన్నింటిని ఇంటికి తెచ్చింది.

71 బహుశా, ఈ ఉదయమున, మీరును కొన్ని బయట ఉద్దేశ్యములను మీతో కూడా కలిగియున్నారు. బహుశా, నీవు నీ సంఘమునకు, నీ ఆలోచనలు, ఎన్నిటినో మోసుకొని వెళ్ళియుంటావు, బాగుంది, వాటిని విడిచిపెట్టుము, శ్రేష్ఠమైన కార్యము నేను ఎరిగినది అదియే.

72 అప్పుడు ఈ బాలిక, బండి ఆగినప్పుడు. ఆమె, ఎల్విస్ ప్రెస్లీ మాదిరిగా, నీకు తెలుసా, ఒక చిన్న బాలికను తనతో తెచ్చుకొంది. నీకు తెలుసా, ఆమె ఆ బండి మీద నిలబడియుండగా. ఆమె తల్లి బయట ఆమె కొరకు నిలబడియున్నది; ఆమె ముఖమంతా, గాయపు మచ్చలతో యున్నది; ఈ తల్లి, చిన్న వంగిపోయిన భుజములతో; మామూలుగా ముతక బట్టలు ధరించి, చిన్న శాలువా భుజము మీద వేసుకొంది. ఆమెతో యున్న ఈ చిన్న వింతైన పాప, క్రిందకు చూసి, "బాగుంది, దౌర్భాగ్యముగా, ఎంతో రోతగా కనబడుచున్న, ఆ దిక్కుమాలినది ఎవరు?" అన్నది.

73 బాగుంది, నీకు తెలుసా, అది ఆ పాపను ఎంత ఇబ్బంది పెట్టినదనగా, ఆమె అన్నది, "ఆమె ఎవరో నాకు తెలియదు," 'కారణమేమనగా ఆమె ఎంతో, వింతగా, ఎన్నో లోకసంబంధమైన ఆలోచనలను తలలో కలిగియున్నది, ఆమె ఇబ్బంది పడింది. అది ఆమె సొంత తల్లి.

74 ఆమె బండి మీద నుండి దిగగానే, ఆ చిన్న తల్లి పరుగెత్తుకొంటూ వెళ్ళి, ఆ పాప చుట్టూ చేతులు వేసింది. ఆమె అన్నది, "ఓ, ప్రియమైన దానా, నీ చిన్న హృదయమును దేవుడు దీవించునుగాక." ఆమె తన వీపును త్రిప్పి, ఆమె తల్లిని ఎరుగనట్లుగా, దూరముగా నడిచివెళ్ళిపోయింది. ఆమె ఎంతో ఇబ్బంది పడింది, కారణమేమనగా ఆమె తల్లి ఎంతో రోతగాయున్నది.

75 అయితే ఆ బండి మీదయున్న కండక్టర్‌కు ఆ కథ తెలుసు. అతడు అక్కడకు నడిచివెళ్ళి, అతని చేతులను ఆ పాప భుజములపై యుంచి, శ్రోతల వైపు ఆ పాపను చుట్టూ త్రిప్పి, ఇలా అన్నాడు, "నీకు సిగ్గుగా లేదా! నీకు సిగ్గుగా లేదా!" అతడన్నాడు, "నీ తల్లి నీకంటే పదిరెట్లు చక్కగా యుండుటను నేను చూశాను." అతడన్నాడు, "నేను ఆమె నివసించే ప్రాంతములోనే నివసించాను." కాని, ఒక దినమున ఏమి జరిగిందో నీకు తెలుసా, "నీవు చిన్న బిడ్డగా యున్నప్పుడు, నీవు పైన మిద్దె మీద ఉయ్యాలలో యున్నావు, మరియు నీ తల్లి ఇంటి వెనుక బట్టలను ఆరవేయుచున్నది." అతడన్నాడు, "అకస్మాత్తుగా పొయ్యి నిప్పంటుకొని, ఇల్లంతా మంటలతో నిండిపోయింది. అప్పుడు నీ తల్లి పరుగులెత్తి, వెళ్ళింది, నీవు మిద్దె మీద యున్నావని ఆమెకు తెలుసు," అతడన్నాడు, "అక్కడ వాళ్ళందరూ ఆమెను పట్టుకొన్నారు, ఆమెను లాగటానికి ప్రయత్నము చేశారు. కాని ఆమె

వదిలించుకొని, మంటల గుండా పరుగెత్తుకొని, మిద్దె మీదకు వెళ్ళి; తన బట్టను తీసివేసి, ఆ బట్టలను నీ చుట్టూ చుట్టింది. ఇప్పుడు ఆమె మంటల గుండా, నిన్ను మోసుకొని క్రిందకు వచ్చింది, స్పృహ తప్పిపోయింది, నీవు వాకిలిలో ఆమె చేతులలో వున్నావు." అతడన్నాడు, "ఆమె ఆమెను కాపాడే వస్త్రములతో, నిన్ను కాపాడింది." "ఈ రోజున నీవు ఇంత సౌందర్యముగా యుండుటకు కారణమేమనగా, ఆ కారణము కొరకే ఆమె వికృతముగా మారింది. నీ తల్లి మీదయున్న గాయములను బట్టి, సిగ్గుపడుతున్నానని నీవు నాతో చెప్పుట నీ భావమా?"

ఈ రోజున నేను ఆలోచిస్తాను;

యేసు ఒంటరిగా సిలువను భరించినట్లైతే,
మరియు ప్రపంచమంతా స్వేచ్ఛగా వెళ్ళింది?
ప్రతి ఒక్కరికి అక్కడ సిలువ యున్నది,
మరియు అక్కడ నాకు ఒక సిలువ యున్నది.

76 యేసు, "బయల్జెబూబు," అని ఈ లోకములో పిలువబడినట్లైతే, మరియు ఆయన ఎగతాళి చేయబడి, పరిహసించబడి, నా కొరకు, సిలువ మీద వ్రేలాడదీయబడి, అవమానమును పొందినట్లైతే; నేను ఆయన పరిశుద్ధత కొరకు నిందను భరించుటకు, ఎంతో సంతోషిస్తాను. అవునండి, "పరిశుద్ధ రోలరు," అని నీవు ఏమని పిలిచినా పరవాలేదు, నీవు కోరిన విధముగా ఎలా పిలిచినా పరవాలేదు, నీవు ఎలాటి నిందను వేసినా పరవాలేదు. అది ఒక్క రవ్వంత అయినా దానిని ఆపదు. ఈ ఉదయమున, నేను కేవలము సంతోషిస్తాను, అదేమనగా, నా హృదయములో పునరుత్థానుడైన క్రీస్తు, జీవిస్తూ, పాలిస్తున్నాడు. నేను ఆయన ఏలికలలో ఒకడను; నీవు కూడా ఒకడవని నేను నమ్ముతాను.

77 ఇప్పుడు మన సమయము ముగించబడింది. అది కచ్చితముగా ఏడు గంటలు, కచ్చితముగా ఆ సమయమునకే మేము కూటమును ముగిస్తామని చెప్పాము. మరియు ఇంకా ముందున్న కూటములు, ఇంకా రెండు గంటలలో, తొమ్మిదిన్నర గంటలకు ప్రారంభమగును.

ఒక్క క్షణము, మనము ప్రార్థన కొరకు, తలలు వంచుదాము.

78 ధన్యుడవైన పరలోకపు తండ్రీ, నలభై ఐదు నిముషములు గడిచియున్నవి, వాక్యము ముందుకు బయలువెళ్ళింది. మా హృదయములు సంతోషముగా ఉన్నవి. సునాదము ముందు కొనసాగుచున్నది; కేవలము ఒక రోజు సునాదము కాదు, కాని నిత్యత్వమంతా సునాదమైయున్నది! మహిమలో, దూతలు పాడుచున్నారు. ఓ దేవా, సంఘము, జయోత్సాహముతో పాడుచున్నది. ఆనందపు గంటలు మ్రోగుచున్నవి. ఒకప్పుడు మరణమునకు దోషులుగా తీర్పు తీర్చబడి, చనిపోయి, సాతాను సమాధికి వెళ్ళవలసిన ఆత్మలు; దయ్యము జయించబడియున్నది! మరణము జయించబడినది. సమాధి జయించబడినది. రోగము జయించబడింది. మూఢ నమ్మకము జయించబడియున్నది. ద్వేషము జయించబడియున్నది. అసూయ జయించబడియున్నది. బేధము జయించబడియున్నది. బిగదీసుకొనుట జయించబడియున్నది. స్వీయ శైలులు

జయించబడినవి. సమస్తమూ జయించబడియున్నవి. క్రీస్తు గొప్ప జయశాలియై యున్నాడు!

ఇది, ఇదిగో బలిష్ఠుడైన జయశాలి, (అని కవి చెప్పాడు)
ఇది, ఇదిగో ఆయన తేటగా కనబడుచున్నాడు,
ఏలయనగా ఆయన బలిష్ఠుడైన జయశాలి,
ఆయన తెరను రెండుగా చీల్చియున్నందున.

79 మనిషిని దేవుని నుండి దాచిన తెరను ఆయన చీల్చివేశాడు, ఇప్పుడు దేవుడు మనుషుల మధ్య నివాసము చేస్తాడు. దేవుని యొక్క స్పష్టతను, దేవుని నుండి దూరముగా యుంచిన తెరను ఆయన చించివేశాడు. దేవుని యొక్క సంతోషమును, ఆయన నుండి దూరముగా దాచిన తెరను ఆయన చించివేశాడు. ఇప్పుడు ఆ తెర రెండుగా చీల్చివేయబడింది. ఆయన స్వరక్తముతో, ఆయన జయశాలిగా నడిచాడు! యుద్ధము సమాప్తమైనది, ఆయన పునరుత్థానములో, ఆయన మనకు దానిని రుజువు చేశాడు. మరియు ఇప్పుడు పరిశుద్ధాత్ముడు ఒక సాక్షిగా, మనలను నడుపుటకు పంపబడ్డాడు.

80 ఓ నిత్యుడవైన దేవా, ఈ ఉదయమున ఇక్కడ ఎవరైనా, జాప్యం చేస్తూ, లోనికి బయటకు దారిలో తిరుగుతున్నట్లైతే, దారి ప్రక్కన పడి, రాజ మార్గము నుండి దూరముగా; మరియు మధ్య దారిలో, ఆ గొప్ప నాయకులతో, ఆ మధ్య రాజమార్గమును త్రొక్కిన గొప్ప నాయకులతో పాటు, ఎన్నడూ వారు తిన్నగా నడవకపోయినట్లైతే; ఈ ఉదయమున, మా ప్రార్థన యేమనగా, వారు తమ సమస్తమును నీకు లోపరచి, బయటకు వచ్చి, తిరిగి లేచిన మా ప్రభువు ద్వారా, జయించబడిన ఈ గొప్ప విజయమును వారు అనుభవించుదురుగాక. తండ్రీ, దానిని దయచేయుము, ఏలయనగా మేము క్రీస్తు నామములో మేము అడుగుచున్నాము.

81 మనము మన తలలను వంచియుండగా. ఎవరైనా క్రీస్తుకు చెయ్యి ఎత్తి, "క్రీస్తు, నేను మెచ్చుకొంటూ, నేను ఎన్నడూ నీ గూర్చి సిగ్గుపడను. నేను కొంచెము పిరికివాడుగా యుండియున్నాను," అని చేతులను ఎత్తుచూ చెప్పేవారు యున్నారా, అని నేను ఆశ్చర్యపడుచున్నాను. ఓ స్త్రీ, ప్రభువు నిన్ను దీవించునుగాక. అయ్యా, ప్రభువు నిన్ను దీవించునుగాక. ప్రభువు నిన్ను, మరియు నిన్ను దీవించునుగాక. ఓ, అయ్యో, ప్రతిచోట చేతులు పైకి వెళ్ళుచున్నవి! "నేను కొంచెము పిరికివాడుగా యుండియున్నాను. నేను ఒక రకముగా సిగ్గుగా యుండియున్నాను. మరియు ఇప్పుడు, నిజముగా నా స్థానమును చూస్తాను. నేను తప్పకుండా ఎన్నడూ దానిని చేయకుండా ఉండవలసియున్నది. నేను తిన్నగా బయటకు నిలబడి, నా సాక్ష్యమును ఇవ్వవలసియున్నది! నేను తప్పక ఆలాగున యుండవలసియున్నది. 'నేను తిరిగి జన్మించానని,' నేను ప్రతి ఒక్కరికి చెప్పాలి, 'నేను పరిశుద్ధాత్మను పొందియున్నానని,' తప్పక ప్రతి ఒక్కరికి చెప్పాలి. నేను సువార్తను గూర్చి సిగ్గుపడను, ఏలయనగా రక్షించబడుటకు అది దేవుని శక్తియైయున్నది. నేను నిజముగా ఒక ముందుకు వెళ్ళే క్రైస్తవుడిగా యుండగోరుచున్నాను. నేను ఆలాగున యుండియుండలేదు. కాని, దేవుని యొక్క సహాయమును బట్టి, ఈ ఈస్టర్ ఉదయము నుండి, నేను ఆలాగున ఉంటాను. నేను ఆలాగున యుంటాను." మనము ప్రార్థించక ముందు ఇంకా

ఎవరైనా, ఇప్పుడు మీ చేతులను ఎత్తుతారా? దేవుడు నిన్ను, నిన్ను, నిన్ను దీవించునుగాక.

82 అయ్యో, ఆ తీర్మానములను చూడండి! దరిదాపుగా, ఈ ఉదయమున, ఈ చిన్న గుంపు ప్రజల మధ్యలో, ఇరవై ఐదు నుండి ముప్పయి వరకు, తమ తీర్మానమును చేశారు. ఈ గొప్ప విజయోత్సపు ఉదయము నుండి, దేవుని యొక్క కృపను బట్టి, వారు బయట నిలబడి, సువార్తను గూర్చి సిగ్గుపడకుండా వెళ్ళుచున్నారు, ఏలయనగా అది రక్షించబడుటకు దేవుని యొక్క శక్తియైయున్నది.

83 ఓ దేవా, ఈ చేతులు పైకి వెళ్ళియుండగా, మరియు సంగీతము, రమ్యముగా తిరిగి మార్గము గుండా ప్రతిధ్వనించుచుండగా, మేము మరణములో నుండి జీవములోనికి దాటియున్నాము, కారణము నీవు చెప్పావు, “నా మాటలు విని, నన్ను పంపిన వానియందు విశ్వాసముంచువాడు, నిత్యజీవము గలవాడు.” వారు మరణములోనుండి, జీవములోనికి దాటియున్నారు, కారణము పునరుత్థానము ద్వారా, వారు జీవముగా మారునట్లు, నీవు మరణమయ్యావు. నీవు దూతల కంటె తక్కువవాడిగా చేయబడి, ఒక మనిషిగా యుండుటకు వచ్చావు, ఇదిగో ఆ వాక్య శరీరము నుండి, బయటకు వచ్చి, శరీరధారి అయ్యావు; మరియు రక్తమును కలిగినవాడవై, మేమందరము తప్పించుకొనుటకుగాను, ఒక మార్గమును తయారుచేసి, నీ రక్తమును కార్చియున్నావు. తరువాత దానిని చేయుట మాత్రమేగాక, (మేము బైబిలులో చదువుతాము), మృతులలో నుండి లేచుట ద్వారా, అది తప్పిపోనిదని నీవు రుజువు చేశావు, మరియు నీవు భూమి మీద యున్నప్పుడు, మృతులను లేపియున్నావు; అంతమాత్రమే కాదు, నీవు అబ్రాహాముకు చేసినట్లుగా, దానిని రెండంతల రుజువుగా చేసి, దానిని ఇచ్చావు; ఇప్పుడు, అంతేకాక, ఒక సాక్ష్యముగా పరిశుద్ధాత్మను తిరిగి పంపియున్నావు. మరియు ఆయన ధన్యమైన సన్నిధి మనలోను, మనతోను యున్నది, మనలను నడిపించుచున్నది, సర్వ సత్యములోనికి మరియు వెలుగులోనికి నడిపించుచున్నది.

84 ఈ ఉదయమున చెప్పుదురుగాక, “ఇప్పుడు, క్రీస్తును నా వాడిగా తీసుకొంటాను,” పైకి లేపబడిన అనేకమైన హస్తములను బట్టి నీకు వందనములు. ఓ దేవా, ధన్యుడైన వారి ప్రభువునకు ప్రాతినిధ్యం వహిస్తూ, ఈ గొప్ప మరణము, సమాధి మరియు పునరుత్థానములో, వారు ఎన్నడూ బాప్తిస్మము పొందకపోయినట్లైతే, వారు ఈ ఉదయాన ఆరాధనకు తిరిగి వస్తూ, ఈ చల్లగాయున్న కొలనులోనికి వెళ్ళుటకు సిద్ధపడి, తమ బట్టలను తెచ్చుకొందురుగాక. తండ్రీ, దానిని దయచేయుము.

85 మమ్మును దీవించండి. మా పాపములను క్షమించండి. రాబోవు యుగముల గుండా, నీకు స్తుతిని చెల్లిస్తున్నాము. యుద్ధమంతా సమాప్తమైనపుడు, పొగంతయూ ఆవిరైపోయినపుడు; మేము కలిగియున్న భూసంబంధమైన పెదవులతో, మాకు కలిగియున్న సమస్తముతో మేము నిన్ను స్తుతించి, సంతోషమంతయూ ముగించబడినపుడు, నిన్ను స్తుతించుటకు, మేము క్రొత్త స్వరములను, క్రొత్త జీవులుగా, కలిగియుంటావు. మేము ఆ సంతోషములోనికి

ప్రవేశించుదుముగాక. ఏలయనగా క్రీస్తు నామములో దీనిని మేము అడుగుచున్నాము. ఆమేన్!

86 ఇప్పుడు మన పాదములపై నిలబడదాము...?...కూటములను మర్చిపోవద్దు, తొమ్మిదిన్నరకు. ఇంటికి వెళ్ళి, మీ అల్పాహారము తీసుకోండి. తిరిగి రండి, ఇప్పుడు మీతో మేము ఉండగోరుచున్నాము, మరియు తరువాత ఈ రాత్రికి, గుర్తుంచుకోండి. నేను చదువుట కొరకు, ప్రార్థించుట కొరకు నేను మధ్యాహ్నము దూరముగా వెళ్ళిపోవాలి.

87 ఏలయనగా నేను మీకు చెబుతున్నాను, అదే, క్రీస్తు సజీవుడైయున్నాడు, ఆయన చనిపోలేదు. నా హృదయమంతటితో, నేను నమ్ముచున్నాను, ఆయన సజీవుడై యున్నాడని చూపుటకు, మరియు ఆయన జీవిత ప్రయాణము గుండా, ఆ మొదటి ఈస్టర్ ఉదయమున చేసిన అవే కార్యములను చేస్తూ, ఈయన ఈ రాత్రి, ఈ కట్టడములో తిన్నగా యున్నాడు. అది ఆలాగు కానియెడల, అప్పుడు నేను ఒక అబద్ధ ప్రవక్తను. మనము జీవించుచున్న ఈ గొప్ప ఘడియలో, ఆశలన్నియూ గతించిపోయినట్లుగా కనబడుచుండగా, దీనిని ఎరుగుటను బట్టి నేను ఎంతో సంతోషించుచున్నాను; క్రీస్తు అను నిశ్చలమైన బండపై నేను నిలబడతాను, మిగిలిన నేలంతయూ మునిగిపోయే ఇసుకయైయున్నది. మంచిది.

88 మన చిన్న, సెలవు తీసుకొనే పాట, యేసు నామమును నీతో తీసుకొని వెళ్ళుము, ప్రతి ఒక్కరూ, ఇప్పుడు అందరము కలిసి.

> యేసు నామమును నీతో తీసుకొనుము,
> చింతతో శ్రమలో యున్న బిడ్డా;
> అది సంతోషము మరియు...

89 చుట్టూ తిరిగి, "ప్రభువుకు స్తోత్రము," అని ఎవరితోనైనా కరచాలనము చెయ్యండి, నీ ప్రక్కనే యున్న ఎవరితోనైనా. [సోదరుడు బ్రెన్‌హాం మిగిలిన వారితో కరచాలను చేస్తూ, సంతోషించుచూ, చెప్పుచున్నారు, "మంచిది, ప్రైయిస్ ద లార్డ్!" అని—సంపా.]

> భూలోకపు నిరీక్షణ మరియు పరలోకపు ఆనందము;
> ప్రశస్తమైన నామము, ఓ ఎంత మధురము!
> భూలోకపు నిరీక్షణ మరియు పరలోకపు ఆనందము.

90 ఇప్పుడు ప్రతిఒక్కరూ తిన్నగా ఇటు చూడండి? మనము ఆయనను స్తుతిద్దాము. సరిగ్గా మీ చేతులను పైకెత్తి, "ప్రభువా, నా ఆత్మను రక్షించినందుకు, నీకు వందనములు," అని చెప్పండి. మంచిది, ప్రతిఒక్కరు!

> ప్రభువా, నా ఆత్మను రక్షించినందుకు, వందనములు.
> ప్రభువా, నన్ను శుద్ధునిగా చేసినందుకు, వందనములు.
> ప్రభువా, నాకు ఇచ్చినందుకు, నీకు వందనములు.
> నీ గొప్ప రక్షణ ఎంతో నిండైనది, మరియు ఉచితమైనది.

91 ఎలాటి ధన్యమైన సంగతి! నీవు ఆయనను ప్రేమిస్తావా? "ఆమేన్," చెప్పు. [సమాజము, "ఆమేన్. ఆమేన్." అని చెప్పుచున్నది.—సంపా.] ఓ...పిల్లలారా, సమస్తము ఇప్పుడు సమాప్తమైనది. ఇక ఎంతమాత్రము అక్కడ యుద్ధము లేదు, ఇక ఎంతమాత్రము అక్కడ యుద్ధములేదు, నీవు చేయవలసినది ఏదియును లేదు;

అది ఇదివరకే ముగించబడింది. మనము కేవలము ఆనందించుటయే! ఓ, అయ్యో! మనము ఆయనలో సంపూర్ణులమైయున్నాము!

...ఆనుకొనుచూ
ప్రతి భయము నుండి సురక్షితముగా మరియు క్షేమముగా;
ఆనుకొనుచూ, ఆనుకొనుచూ,
శాశ్వతమైన హస్తముపై ఆనుకొనుచూ.

ఓ, యాత్రికుని ప్రయాణములో నడుచుట ఎంత రమ్యముగా యున్నది,
శాశ్వతమైన హస్తముపై ఆనుకొనుచూ;
ఓ, రోజు రోజు, దారి ఎంత ప్రకాశముగా ఎదుగుతుంది,
శాశ్వతమైన హస్తముపై ఆనుకొనుచూ,

ఆనుకొనుచూ, ఆనుకొనుచూ,
ప్రతి భయము నుండి సురక్షితముగా మరియు క్షేమముగా;
ఆనుకొనుచూ, ఆనుకొనుచూ,
శాశ్వతమైన హస్తముపై ఆనుకొనుచూ.

చేతి రుమాలును కలిగిన మీరు, దానిని బయటకు తీయండి.

...ఓ, ఆనుకొనుచూ,
ప్రతి భయము నుండి సురక్షితముగా మరియు క్షేమముగా;
ఆనుకొనుచూ, ఆనుకొనుచూ,
శాశ్వతమైన హస్తముపై ఆనుకొనుచూ.

ఇప్పుడు, నీ బైబిలు!

ఆనుకొనుచూ, ఆనుకొనుచూ,
ప్రతి భయము నుండి సురక్షితముగా మరియు క్షేమముగా;
ఆనుకొనుచూ, ఆనుకొనుచూ,
శాశ్వతమైన హస్తముపై ఆనుకొనుచూ.

92 అది ఏమిటి? సురక్షితముగా, క్షేమముగా, అంతా సమాప్తమైనది, అంతా ముగించబడింది, యుద్ధము సమాప్తమైనది, చివరి ముద్ర విప్పబడింది, ఆయన ఆరోహణమైనాడు. హల్లెలూయ!

ఆనుకొనుచూ, ఆనుకొనుచూ,
ప్రతి భయము నుండి సురక్షితముగా మరియు క్షేమముగా;
ఆనుకొనుచూ, ఆనుకొనుచూ,
శాశ్వతమైన హస్తముపై ఆనుకొనుచూ.

93 దేవుడు మనలను ఎక్కడ నుండి తీసియున్నాడో, ఆ ధూళి వైపు మన తలను వంచుదాము, ఒక రోజున మనము భూమి యొక్క ధూళి నుండి పైకి వెళతాము. ఏలయనగా, మన ప్రభువు, మట్టి నుండి తీయబడ్డాడు, మట్టిలోనికి వెళ్ళాడు; ఆయన అమర్త్యమైన ఆత్మను ఇచ్చుటకు, మట్టిలోనికి వెళ్ళి, మట్టి నుండి పైకి తీయబడ్డాడు. మరియు ఆయనలోయున్న వారందరూ, ఒక దినమున, ధన్యమైన ప్రాంతములోనికి, ఆయనతో ఆరోహణమవుతాము.

94 మనము మన తలలను వంచియుండగా. ఈ ఉదయమున సోదరుడు స్మిత్ మన మధ్య యుండుటను నేను చూస్తాను, చర్చ్ ఆఫ్ గాడ్ యొక్క సంఘకాపరి; గతరాత్రి నన్ను పిలిచియున్నాడు. స్మిత్ సోదరుడా, నీవు బయటకు అడుగు వేయగలవా. ఇప్పుడు నేను ఆశ్చర్యపోతాను, సోదరుడు స్మిత్, ప్రార్థన ద్వారా మనకు సెలవిచ్చుచుండగా. మీరు మీ గృహములకు వెళ్ళుటకు త్వరపడుచుండగా, మీ అల్పాహారమును తీసుకోండి. తిరిగి సండే స్కూల్ కూటము కొరకు, బాప్తిస్మము కూటము కొరకు తిరిగిరండి, వెంటనే తొమ్మిదిన్నరకు ప్రారంభమవుతుంది. సోదరుడు స్మిత్ ప్రార్థించి, మనకు సెలవిచ్చుచుండగా, మన తలలను వంచుదాము.

***గొప్ప బలిష్ఠుడైన జయశాలి*** TEL57-0421s

(The Great And Mighty Conqueror)

**ఈస్టర్ ఉజ్జీవము సిరీస్**

ఈ వర్తమానమును 1957వ సంవత్సరము ఏప్రిల్ 21 వ తారీఖు, ఈస్టర్ ఆదివార ఉదయమున, అమెరికా దేశములోని, ఇండియానా రాష్ట్రములోని, జఫర్‌సన్‌విల్ లోనున్న బ్రెన్‌హాం టెబర్నికల్ లో సహోదరుడు విలియం మారియన్ బ్రెన్‌హాం గారు ప్రసంగించియుండిరి. మేగ్నిటిక్ టేప్ రికార్డింగ్ నుండి నోట చెప్పిన వర్తమానమును ముద్రించబడిన పుటల పైకి సక్రమముగా బదిలీ చేయుటకై ప్రతియొక్క ప్రయత్నము చేయబడినది. ఈ వర్తమానమును ఉన్నది ఉన్నట్లుగా ముద్రించబడి Voice of God Recordings వారిచే ఉచితముగా పంచిపెట్టబడుచున్నది.

TELUGU

©2020 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

## కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హో ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org